ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా లోకే ధర్మిష్ఠం ప్రజా ఉపసర్పన్తి
ధర్మే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్ధర్మం పరమం వదన్తి (మహానారాయణం)

# ఆశ్వలాయన గృహ్యసూత్రము

## గృహ్యపరిశిష్టము విశేషార్థ సమేతము

ఓమ్


తెలుగుతాత్పర్యము
డా. నల్లంతిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు
విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు



గాయత్రీ ప్రచురణలు
దేవుని అల్వాల, హైదరాబాద్-10.

హరిః ఓమ్

# ఆశ్వలాయన గృహ్యసూత్రము

## (గృహ్యపరిశిష్టము - విశేషార్థ సహితము)


తాత్పర్య రచన

**డా॥ నల్లంతిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు**

విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు



**గాయత్రీ ప్రచురణలు**

**హైదరాబాద్ -500010**

**ఆశ్వలాయన గృహ్య సూత్రము తెలుగు తాత్పర్యంతో**

**డా. నల్లంతిగళ్ లక్ష్మీనరసింహాచార్య**

**ప్రథమ ముద్రణ : 2006**

**ద్వితీయ ముద్రణ : 2012**

**ప్రతులు : 300**

**వెల : రూ 200/-**

ప్రతులకు :

**శ్రీమతి యన్. రంగనాయకమ్మగారు,**

7-1-110, రెడ్డి ఎన్‌క్లేవ్,

దేవుని అల్వాల, హైదరాబాదు - 500010,

సెల్ : 9247355, 9704168678

డి.టి.పి. మరియు ముద్రణ :

**నేరెళ్ళ వేణు గోపాలాచార్య,**

భీం రావ్ కాలనీ, పాత అల్వాల, హైదరాబాద్- 10

మొబైల్ : 9440547660

**ఫోన్ : 27532612**

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహ పరబ్రహ్మణే నమః
శ్రీ హయవదనాయ నమః

# ఆశ్వలాయన గృహ్యసూత్రమ్

అథ ప్రథమో-ధ్యాయః - ప్రథమాధ్యాయము
ప్రథమఖండము

**పాకయజ్ఞములు**

**(హరిః ఓం) ఉక్తాని వైతానికాని । గృహ్యాణి వక్ష్యామః ॥** **1**

ఇంతవరకు అగ్నులకు సంబంధించిన శ్రౌతసూత్రములను చెప్పితిని. ఇకముందు గృహస్థు చేయవలసిన గృహకర్మలకు సంబంధించిన సూత్రములను తెల్పెదను (అని ఆశ్వలాయన మహర్షి పలుకుచున్నాడు). గృహ శబ్దమునకు భార్య, ఇల్లు అను అర్థములున్నందువలన భార్యాసహితుడై గృహములో చేయదగిన కర్మలు గృహ్యకర్మలు. ఇది సామాన్యార్థమే. సమావర్తనాది వ్రతములను బ్రహ్మచారియే చేయును. అట్లే శవదాహము మొదలగు వాటిని ఇంటి వెలుపల చేసినను వాటిని కూడ గృహ్యకర్మలనియే అందురు.

**త్రయః పాకయజ్ఞాః ॥** **2**

పాకయజ్ఞములు, హుతము, ప్రహుతము, బ్రహ్మహుతమని మూడు విధములు. పాక శబ్దమునకు అల్పార్థమున్నందువలన పాకయజ్ఞమనగా అల్పకాలమున చేయు యజ్ఞము. పాక శబ్దమునకు ప్రశస్తము అని కూడ అర్థమున్నందువలన పాకయజ్ఞమనగా ప్రశస్తమైన యజ్ఞమని కూడ చెప్పవచ్చును. ఔపాసన, వైశ్వదేవ, స్థాలీపాకాదులు పాకయజ్ఞములని ఆపస్తంబ గృహ్యసూత్రము (1-2-9)తెలుపుచున్నది.

**హుతా అగ్నౌ హూయమానాః అనగ్నౌ ప్రహుతా**
**బ్రాహ్మణభోజనే బ్రహ్మణి హుతాః ॥** **3**

అగ్నియందు హోమము చేయువానిని హుతములందురు. అగ్నిసంబంధము లేని బలిహరణాదులను ప్రహుతములందురు. అట్లే బ్రాహ్మణ భోజనమును బ్రహ్మహుతమందురు. మనుస్మృతి అహుతము, ప్రాశితములను వాటితో కలిపి పంచయజ్ఞములని పేర్కొనుచున్నది. వీటిలో జపము అహుతము. ప్రాశితము పితృతర్పణమని అధ్యా. 3-73, 74 శ్లోకములందు పేర్కొనబడినది.

**అథాప్యృచ ఉదాహరన్తి యః సమిధాయ ఆహుతీ యో వేదేనేతి ॥** **4**

"యః సమిధా య ఆహుతీః", "యో వేదేన" అను రెండు ఋక్కులను ఉదాహరణగా జూపి ఆహితాగ్నియైనవాడు శ్రౌత కార్యములతో పాటు పాక యజ్ఞములను కూడ తప్పక చేయవలెనని అందురు.

**సమిధమేవాపి శ్రద్దధాన ఆదధన్మన్యేత యజ ఇదమితి నమస్తస్మై య ఆహుత్యా యో వేదేనేతి విద్యయైవాప్యస్తి ప్రీతిస్తదేతత్పశ్యన్నృషిరువాచ । అగోరుధాయ గవిషేద్యుక్షా యదస్యం వచః । ఘృతాత్స్వాదీయో మధునశ్చ వోచతేతి । వచ ఏవ మ ఇదం ఘృతాచ్చ మధునశ్చ స్వాదీయో-స్తి ప్రీతిః స్వాదీయో-స్తిత్యేవ తదాహ । ఆ తేఅగ్న ఋచా హవిర్హృదా తష్టం భరామసి । తే తే భవన్త్వక్షణ ఋషభాసో వశా ఉతేతి । ఏత ఏవ మ ఉక్షణశ్చ ఋషభాశ్చ వశాశ్చ భవన్తి। య ఇమం స్వాధ్యాయమధీయత ఇతి యో నమసా స్వధ్వర ఇతి నమస్కారేణ వై ఖల్వపి న వై దేవా నమస్కారమతి యజ్ఞో వై నమ ఇతి హి బ్రాహ్మణం భవతి॥ 5**

"సమిధమేవాపి మొదలుకొని యజ్ఞో వై నమః" అనునంతవరకు ఉన్న మంత్ర సముదాయమంతయు బ్రాహ్మణ భాగము.

### ప్రథమఖండము సమాప్తము

## ద్వితీయ ఖండము

### పంచ యజ్ఞములు

**అథ సాయం ప్రాతః సిద్ధస్య హవిష్యస్య జుహుయాత్ ॥ 1**

వండినఅన్నముచే సాయం, ప్రాతః కాలహోమములు చేయవలెను.

**దేవ యజ్ఞమందలి మంత్రములు :-**

**అగ్నిహోత్ర దేవతాభ్యః సోమాయ వనస్పతయే-గ్నీషోమాభ్యామింద్రాగ్నిభ్యాం ద్యావాపృథివ్యాభ్యాం ధన్వంతరయ ఇంద్రాయ విశ్వేభ్యో దేవేభ్యో బ్రహ్మణే॥2**

"అగ్నిహోత్ర దేవతాభ్యః స్వాహా, సోమాయస్వాహా, వనస్పతయే స్వాహా, అగ్నీషోమాభ్యాం స్వాహా, ఇంద్రాగ్నిభ్యాం స్వాహా, ద్యావాపృథివ్యాభ్యాం స్వాహా, ధన్వంతరయే స్వాహా, ఇంద్రాయ స్వాహా, విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా, బ్రహ్మణే స్వాహా" అను మంత్రములచే దేవయజ్ఞము చేయవలెను.

**స్వాహేత్యథ బలిహరణమ్ ॥ 3**

దేవయజ్ఞము తరువాత బలిహరణము (వైశ్వదేవము) చేయవలెను. బ్రహ్మయజ్ఞమును దేవయజ్ఞమునకు ముందు లేక తరువాత చేయవచ్చును. మనుష్య

యజ్ఞమును మాత్రము "వైశ్వదేవం కృత్వా తిష్ఠన్నతిథిమాకాంక్షేత్" అను ప్రమాణము ననుసరించి వైశ్వదేవము తరువాతనే చేయవలెను.

**ఏతాభ్యశ్చైవ దేవతాభ్యః । అద్భ్య ఓషధివనస్పతిభ్యో గృహాయ గృహదేవతాభ్యో వాస్తుదేవతాభ్యః ॥ 4**

పైన పేర్కొన్న దేవతలతోపాటు "చ" కారము వలన ముందు పేర్కొనబోవు దేవతలకు కూడ బలిని ఈయవలెను. "అద్భ్యః స్వాహా, ఓషధివనస్పతిభ్యః స్వాహా, గృహాయ స్వాహా, గృహదేవతాభ్యః స్వాహా, వాస్తుదేవతాభ్యః స్వాహా" అని ఆయా దేవతలకు బలిని ఈయవలెను.

**ఇంద్రాయేంద్రపురుషేభ్యో యమాయ యమపురుషేభ్యో వరుణాయ వరుణ పురుషేభ్యః సోమాయ సోమపురుషేభ్య ఇతి ప్రతిదిశమ్ ॥ 5**

అట్లే తూర్పు దిక్కునందు "ఇంద్రాయేంద్రపురుషేభ్యః స్వాహా" అని, దక్షిణమున "యమాయ యమపురుషేభ్యః స్వాహా" అని, పశ్చిమదిక్కున "వరుణాయ వరుణపురుషేభ్యః స్వాహా" అని, ఉత్తరమున "సోమాయ సోమపురుషేభ్యః స్వాహా" అని నాలుగు దిక్కులందు బలిని ఈయవలెను.

**బ్రహ్మణే బ్రహ్మపురుషేభ్య ఇతి మధ్యే ॥ 6**

"బ్రహ్మణే బ్రహ్మపురుషేభ్యః స్వాహా" అని పైదిగ్దేవతల మధ్యభాగమున బలిని ఈయవలెను.

**విశ్వేభ్యో దేవేభ్యః ॥ 7**

"విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా"అని దిగ్దేవతలమధ్యభాగమున బలినీయవలెను.

**సర్వేభ్యో భూతేభ్యో దివాచారిభ్య ఇతి దివా ॥ 8**

అదేవిధముగా మధ్య భాగముననే "సర్వేభ్యో భూతేభ్యో దివాచారిభ్యః స్వాహా" అని పగటిపూటబలిని ఈయవలెను. వైశ్వదేవమును అగ్నిహోత్రమువలె సాయంకాలమున ప్రారంభింపక ఉదయముననే ప్రారంభింపవలెను.

**నక్తం చారిభ్య ఇతి నక్తమ్ ॥ 9**

"నక్తంచారిభ్యః సర్వభూతేభ్యస్స్వాహా"అని సాయంకాలబలిని ఈయవలెను.

**రక్షోభ్య ఇత్యుత్తరతః ॥ 10**

"రక్షోభ్యః స్వాహా" అనుచు అందరికి ఉత్తరమున బలిని ఈయవలెను.

**స్వధా పితృభ్య ఇతి ప్రాచీనావీతీ శేషం దక్షిణా నినయేత్ ॥ 11**

ఇంతవరకు ఉపవీతిగా ఉంచుకొని బలిహరణమును ఆచరింపవలెను.

తరువాత ప్రాచీనావీతిగా "పిత్రృభ్యః స్వధా" అని బలిని పెట్టవలెను. ఇది పితృయజ్ఞము. మిగిలిన బలిని దక్షిణమున వదలిపెట్టవలెను. వైశ్వదేవమును చేతిచేతనే పెట్టవలెను. స్రువము మొదలైనవస్తువులను సహాయముగా తీసికొనరాదు. ఈ సూత్రమున దక్షిణాం అనుటకుబదులు దక్షిణా అని వాడబడినది. ఇది ఆర్ష ప్రయోగము కాబోలును. అట్లే భూతబలి గురించి మనుస్మృతిలో విపులంగా3-4 - 93 శ్లోకములందు వివరింపబడింది.

**ద్వితీయ ఖండము సమాప్తము**

**(ఈక్రింది పరిశిష్టము ప్రాచీన గ్రంథములననుసరించి నిర్ణయసాగర్ ప్రెస్ ముంబైవారు ముద్రించిన ఆశ్వలాయన గృహ్యసూత్రమున కనిపించుచున్నది). ఇదికూడ భూతబలికి సంబంధించినదే కావున అనువదింపబడినది.**

**అథ గృహబలిదేవతానాకీర్త్తయిష్యామో యత్ర యత్ర వసన్తి తే ।**
**ద్వారే పితామహం విద్యాత్ ప్రక్రీళే చ ఉమాపతిమ్ ॥**

ఇంటిలో బలిఇవ్వవలసిన దేవతలస్థానమును వివరింతును. ద్వారమున బ్రహ్మదేవునకు ప్రక్రీడమున శంకరునకు బలిపెట్టవలెను.

**ఆగ్నేయ్యాం బలభద్రం చ యమం విష్ణుం చ దక్షిణే ।**
**నైఋత్యాం స్కంద వరుణం చ సోమం సూర్యం చ పశ్చిమే ॥**

ఆగ్నేయమున బలభద్రునకు, దక్షిణమున యమునకు, విష్ణువునకు బలిని సమర్పింపవలెను. అట్లే నైఋతిదిక్కున స్కందునకు, వరుణునకు, పశ్చిమదిక్కున సోమ, సూర్యులకు బలినీయవలెను.

**వాయవ్యామశ్వినౌ వసవః సోమో రుద్ర ఉత్తరస్యాం దిశి ।**
**ఈశాన్యాం నక్షత్రాణీంద్రగృహాః పూర్వస్యాం దిశి ॥**

వాయవ్యమున అశ్వినీదేవతలువసువులకు, ఉత్తరమున సోమరుద్రులకు, ఈశాన్యమున నక్షత్రములకు, తూర్పున ఇంద్రునకు బలినీయవలెను.

**గృహమధ్యే బ్రహ్మాణం ప్రతిష్ఠాప్య ఋద్ధిః వృద్ధిః శ్రియా కీర్త్తిరితి ।**

గృహమధ్యభాగమున బ్రహ్మదేవుని ప్రతిష్ఠించి, ఋద్ధి, వృద్ధి, శ్రీ, కీర్తి అనుమంత్రములతో బలినీయవలెను.

**(ప్రదక్షిణంనిష్క్రమ్య గృహనివేశనాంతస్య ప్రాగుదజ్ ప్రోక్ష్య బలింనివేదయేత్ )**

ఇంటిలోకి సవ్యముగా పోయి (తూర్పున ఉన్న) గదియొక్క ఈశాన్య భాగమున జలమును ప్రోక్షించి బలినీయవలెను.

**తతః స్మార్తబలిత్రయం గృహాంగణే దేయం విహితం ।**

తరువాత ఇంటిముందు (అంగణమునందు) స్మృతివిహితమైన మూడు బలులు పెట్టవలెను.

**యే భూతాః ప్రచరన్తి దివా నక్తం బలిమిచ్ఛంతో వితుదస్య ప్రేష్యాః ।**
**తేభ్యో బలిం పుష్టికామో దదామి మయి పుష్టిం పుష్టిపతిర్దదాతు స్వాహా ॥**
**ఐంద్రవారుణవాయవ్యాం యామ్యాం నైఋతికాశ్చయే ।**
**తే కాకాః ప్రతిగృహ్ణన్తు భూమ్యాం పిండం మయార్పితమ్ ॥**

"యే భూతాః ప్రచరంతి" అను మంత్రమును చదువుచు తూర్పు, పడమర, వాయవ్యము, దక్షిణ దిక్కులు, నిర్ఋతి దిక్కునకు చెందిన కాకములు నేను భూమిపై పెట్టిన పిండమును స్వీకరించు గాక!అనుచు బలినీయవలెను.

**వైవస్వత కులే జాతౌ ద్వౌ శ్యామ శబలౌ శునౌ ।**
**తాభ్యాం పిండో మయా దత్తో రక్షేతాం పథి మాం సదా ॥**

వైవస్వతవంశమున పుట్టిన నలుపు, చిత్రవర్ణముకల శునకములు నేను పెట్టిన బలిపిండమును తిని(ప్రయాణసమయమున) మార్గమందున్న నన్ను ఎల్లప్పుడు రక్షించు గాక!

**శ్వ చాండాల భూత పతిత వాయసేభ్యోఽన్నం భూమౌ నిక్షిపేత్ ।**
**యమోఽసి యమదూతోఽసి వాయసోఽసి నమోఽస్తు తే ॥**

"యమోఽసి యమదూతోఽసి" అనుచు కాకులు, శునకములు, చండాలురు,పతితులు, ఇతరప్రాణులకు అన్నమును(బలిని)భూమిపై ఉంచవలెను.

**గోదోహనమాత్రం తత్ర స్థిత్వాఽతిథిమాకాంక్షేత్ ।**

శునకములు, పతితులు మొదలగువారికి భూతబలిని సమర్పించిన తరువాత గోదోహనకాలము (కొద్దికాలము)ఇంటిముందే నిలబడి మనుష్య యజ్ఞము చేయుటకై అతిథి ఎవ్వడైనను తన ఇంటికి వచ్చునేమోయని ఎదురు చూడవలెను.

**హస్తౌ పాదౌ ప్రక్షాళ్యాచమ్య గృహం ప్రవిశేత్ । శాంతా పృథివీ శివమంతరిక్షం ద్యౌర్నో దేవ్యభయం నో అస్తు । శివా దిశః ప్రదిశ ఉద్దిశో న ఆపో విద్యుతః పరిపాన్తు సర్వతః ॥ శాంతిః శాంతిః శాంతిః**

అట్లు క్షణకాలము చూచి కాళ్ళు, చేతులుకడుగుకొని, ఆచమనముచేసి "శాంతా పృథివీ" అను మంత్రమును చదువుచు ఇంటిలోపలికి పోవలెను.

**పరిశిష్టము సమాప్తము**

## తృతీయ ఖండము

**అగ్నిప్రతిష్ఠ**

**అథ ఖలు యత్ర క్వ చ హోష్యన్ స్యాదిషుమాత్రావరం సర్వతఃస్థండిలమ్ ఉపలిప్యఉల్లిఖ్య షడ్లేఖా ఉదగాయతాం పశ్చాత్ప్రాగాయతే నానాంతయోస్తిస్రో మధ్యే తదభ్యుక్ష్య అగ్నిం ప్రతిష్ఠాప్య అన్వాధాయ పరిసముహ్య పరిస్తీర్య పురస్తాద్దక్షిణతః పశ్చాదుత్తరతః ఇత్యుదక్సంస్థం తూష్ణీం పర్యుక్షణమ్ ॥ 1**

హోమము చేయదలచినపుడు నాలుగువైపుల బాణముకంటె కొద్దిగ ఎక్కువగానున్న స్థండిలమునంతయు గోమయముచే అలికి దానిపై ఆరు రేఖలు గీయవలెను. స్థండిలముయొక్క మధ్య భాగమున దక్షిణమునుండి ఉత్తరమునకు ఒక లేఖను గీచి తరువాత స్థండిలముయొక్క చివరి భాగములందు రెండు రేఖలను పడమరనుండి తూర్పునకు ఒకదానికొకటి తగులకుండ గీచి ఆ తరువాత ఆ రేఖలమధ్య ఒకదానికొకటి తగులకుండ ఇంకను మూడు గీతలను ప్రాగాయతములుగానే గీయవలెను. ఆ స్థండిలముపై నీటిని అభ్యుక్షణము చేసి (చల్లి) తరువాత అగ్ని ప్రతిష్ఠ చేసి దానిపై సమిధలనుంచవలెను. అటుపిమ్మట అగ్నికి చుట్టు పరిమార్జనము చేసి కుడివైపునుండి ఎడమవైపు దర్భలను చుట్టు పరచవలెను. (పరిస్తరణము చేయవలెను). తరువాత మంత్రములేవియు చదువకుండ ఈశాన్యమునుండి ఉత్తరము వరకు అగ్నికి చుట్టు కంచు లేక మట్టి పాత్ర మొదలైన పాత్రలోని నీరును చల్లవలెను.

**పవిత్రాభ్యామాజ్యస్యోత్పవనమ్ ॥ 2**

రెండు దర్భ పవిత్రలచే పాత్రలోని నేతిని ఉత్పవనము (రాయుట) చేయవలెను.

**పవిత్రలు, ఉత్పవనము**

**అప్రచ్ఛిన్నాగ్రావనన్తర్గర్భౌ ప్రాదేశమాత్రౌ కుశౌ నానా-న్తయోర్గృహీత్వా అంగుష్ఠోపకనిష్ఠికాభ్యాముత్తానాభ్యాం పాణిభ్యాం సవితుష్ట్వా ప్రసవ ఉత్పునామ్యచ్ఛిద్రేణ పవిత్రేణ వసోః సూర్యస్య రశ్మిభిరితి ప్రాగుత్పునాతి సకృన్మంత్రేణ ద్విస్తూష్ణీమ్ ॥ 3**

కొనలు విరుగనివి, అంతర్గర్భములు కానివి (మధ్యభాగమున పిలకలు లేనివి), జిట్టెడు పొడవున్న రెండుదర్భలను ఒకదానికొకటితగులకుండ బొటన వ్రేలు, ఉంగరపు వ్రేళ్ళచే చివరలను పట్టుకొని ఒక పర్యాయము "సవితుష్ట్వా --- రశ్మిభిః" అను మంత్రముచదువుచు తూర్పుదిశగా ఉత్పవనము చేయవలెను. తరువాత

మంత్రములేవీ చదువకుండ రెండుమార్లు ఉత్పవనము చేయవలెను. ఇట్లు మూడుపర్యాయములు ఉత్పవనము చేయవలెను.

**కృతాకృతమాజ్యహోమేషు పరిస్తరణమ్ ॥** **4**

ఆజ్యముచేత చేయు హోమములందు దర్భలను అగ్నిచుట్టు పరచు విధానము (పరిస్తరణము) నియమితముగా (తప్పనిసరిగా) కన్పింపదు.

**తథాఽఽజ్యభాగౌ పాకయజ్ఞేషు ॥** **5**

అదేవిధముగా పాకయజ్ఞములందు ఆజ్యభాగములనాచరించుట (చక్షుర్ హోమములు) నియమితముగా కన్పింపదు.

**బ్రహ్మా చ ధన్వన్తరియజ్ఞ శూలగవ వర్జ్యమ్ ॥** **6**

అట్లే ధన్వంతరి యజ్ఞము, శూలగవము అనునవి తప్ప మిగిలిన పాకయజ్ఞములందు బ్రహ్మ కూడ తప్పక ఉండవలెనను నియమము లేదు.

**అముష్మై స్వాహేతి జుహుయాత్ ॥** **7**

హోమము చేయుచున్నప్పుడు అగ్నయే స్వాహా బ్రహ్మణే స్వాహా మొదలగుదేవతలయొక్క పేర్లు చెప్పుచు స్వాహాకారమును చేయవలెను.

**అగ్నిరింద్రః ప్రజాపతిర్విశ్వేదేవా బ్రహ్మేత్యనాదేశే ॥** **8**

ఈ దేవతలకొరకు హోమము చేయవలెనని స్పష్టముగా తెలుపబడని హోమములందు అగ్ని, ఇంద్రుడు, ప్రజాపతి, విశ్వే దేవతలు బ్రహ్మ అను దేవతలకు హోమము చేయవలెను.

**ఏకబర్హిరాజ్యస్విష్టకృతః స్యుః తుల్యకాలాః ॥** **9**

ఒకే కాలమున రెండు లేక మూడు హోమములు జరుగుచున్నచో అవి తుల్యకాలములగును. ఉదా:- పార్వణ సమయమున కామ్యహోమము కూడ చేయుచున్నచో అవి తుల్యకాలములు. అట్లే ఆగ్రయణము, ఆశ్వయుజ హోమము ఏకకాలమున చేసినచో అవి తుల్యకాలములు. అట్టి తుల్యకాల హోమములందు దర్భలు, నేయి, స్విష్టకృద్ధోమము విడివిడిగా ఉండవు.

**తదేషాఽభియజ్ఞగాథా గీయతే ।పాకయజ్ఞాన్సమాసాద్యఏకాజ్యానేకబర్హిషః । ఏకస్విష్టకృతః కుర్యాత్ నానాఽపి సతి దైవతే ॥** **10**

పాకయజ్ఞములను ఒకే కాలమున చేయవలసివచ్చినచో ఆ పాకయజ్ఞములందు దేవతలు భిన్నముగా ఉన్నప్పటికిని ఆజ్యము, దర్భలు, స్విష్టకృద్ధోమము ఒక్కటిగానే ఉండునని ఈ యజ్ఞగాథ తెలుపుచున్నది.

అగ్నిముఖము ఆపస్తంబగృహ్యసూత్రమందు (1–1–12 నుండి 1–2–8 వరకు) చాల వివరముగానున్నది

**మూడవ ఖండము సమాప్తము.**

**నాలుగవ ఖండము**

**ఉదగయన ఆపూర్యమాణపక్షే కల్యాణే నక్షత్రే చౌలకర్మోపనయన గోదాన వివాహాః ॥** **1**

చౌలకర్మ (పుట్టువెంట్రుకలు తీయుట) ఉపనయనము, గోదానము, వివాహము అనువానిని ఉత్తరాయణమున, చంద్రుడు పూర్ణకళలతోనున్న పక్షమున (శుక్ల పక్షమున) శుభనక్షత్రములుగా పేర్కొనబడిన సమయమున చేయవలెను. గోదానశబ్దమువల్ల సమావర్తనమును కూడ తీసికొనవలెనని పెద్దలందురు.

**సార్వకాలమేకే వివాహమ్ ॥** **2**

కొందరాచార్యులు వివాహమును అన్నివేళలందు చేయవచ్చునని అందురు.

**తేషాం పురస్తాత్చతస్ర ఆజ్యాహుతీర్జుహుయాత్ ॥** **3**

వాటియందు (శుభకార్యములందు) తొలుత నాలుగు ఆజ్యాహుతులను చేయవలెను.

**అగ్న ఆయూంషి పవస ఇతి తిసృభిః ప్రజాపతే న త్వదేతాన్యన్య ఇతి చ వ్యాహృతిభిర్వా ॥** **4**

“అగ్నే, ఆయూంషి, పవసః” అను మూడు ఋక్కులు మరియు “ప్రజాపతే న త్వదేతాన్యన్య” అను ఋక్కుచేత నాలుగు ఆజ్యాహుతులను చేయవలెను. లేనిచో “భూః స్వాహా భువః స్వాహా, సువః స్వాహా భూర్భువః స్వాహా” అను వ్యాహృతులచే నాలుగు ఆజ్యాహుతులనివ్వవలెను.

**సముచ్చయమేకే ॥** **5**

కొందరాచార్యులు పైన పేర్కొన్న నాలుగు ఋక్కులు మరియు నాలుగు వ్యాహృతులచే ఆజ్యాహుతులు చేయవలెనని అందురు. అందువలన వారి అభిప్రాయము ననుసరించి ఎనిమిది ఆజ్యాహుతులను చేయవలెను.

**నైకే కాంచన ॥** **6**

మరి కొందరాచార్యులు పైన పేర్కొన్న ఎట్టి ఆహుతులను చేయరాదని అందురు.

**త్వమర్యమా భవసి యత్కానీనమితి వివాహే చతుర్థీమ్ ॥** **7**

వివాహమందు “త్వమర్యమా భవసి” అను మంత్రమును చదువుచు నాలుగవ

ఆహుతిని ఇవ్వవలెను. ఈ ఆహుతి పూర్వము చెప్పినవాటికి విరుద్ధముగా కాక ప్రత్యేకముగా చెప్పినట్లు గ్రహింపవలెను.

**నాలుగవ ఖండము సమాప్తము**

## ఐదవ ఖండము

**కన్యాపరీక్ష**

**కులమగ్రే పరీక్షేత యే మాతృతః పితృతశ్చేతి యథోక్తం పురస్తాత్ ॥ 1**

వివాహమునకు ముందు, తల్లిదండ్రులకు సంబంధించిన వంశమును పరీక్షింపవలెను. పదితరములకు ముందున్న తల్లివంశము వారియొక్క, తండ్రివంశము వారియొక్క విద్య, పుణ్య కార్యాచరణము, మొదలగువానిని పరీక్షింపవలెనని చెప్పబడినది. కొందరాచార్యులు తండ్రి వంశమునకు సంబంధించినవిషయములనే పరీక్షింపవలెనని అందురు.(ఆశ్వ. శ్రౌ. సూ. 9-3)

**బుద్ధిమతే కన్యాం ప్రయచ్ఛేత ॥ 2**

బుద్ధిమంతుడైన వరునకు కన్యనిచ్చి వివాహము చేయవలెను.

**బుద్ధి రూప శీల లక్షణ సంపన్నామ్ అరోగామ్ ఉపయచ్ఛేత ॥ 3**

వివాహము చేసికొనబోవు కన్య చక్కని బుద్ధి, మంచిరూపము, మంచినడవడి, చక్కని లక్షణములు కలది కావలెను. అట్లే ఆ కన్య దీర్ఘ రోగములు కలది కారాదు. అట్టి సల్లక్షణములు కల కన్యనే వివాహము చేసికొనవలెను.

**దుర్విజ్ఞేయాని లక్షణానీతి ॥ 4**

సల్లక్షణములగురించి తెలిసికొనవలెనన్నచో మిక్కిలి కష్టము కావున కన్యకనిట్లు పరీక్షింపవలెను.

**అష్టౌ పిండాన్ కృత్వా ఋతమగ్రే ప్రథమం జజ్ఞ ఋతే సత్యం ప్రతిష్ఠితం ।**
**యదియం కుమార్యభిజాతా తదియ మిహ ప్రతిపద్యతాం యత్సత్యం**
**తద్దృశ్యతామితి పిండానభిమంత్ర్య కుమారీం బ్రూయాదేషామేకం గృహాణేతి ॥**
**5**

ఎనిమిది ప్రదేశములనుండి మట్టిని తెచ్చి ఎనిమిది ముద్దలు చేసి "ఋతమగ్రే" అను మంత్రమును చదువుచు మట్టి ముద్దలనభిమంత్రింపవలెను.

తరువాత కన్యతో ఈ మట్టి ముద్దలందు ఏదేని ఒక ముద్దను చేతిలోనికి తీసికొమ్మని చెప్పవలెను.

**క్షేత్రాచ్చేదుభయతః సస్యాత్ గృహ్ణీయాదన్నవత్యస్యాఃప్రజా భవిష్యతీతి విద్యాత్। గోష్ఠాత్పశుమతీ వేది పురీషాద్బ్రహ్మవర్చస్వినీ అవిదాసినో హ్రదాత్సర్వసంపన్నా దేవనాత్కితవీ చతుష్పథాత్ ద్విప్రవ్రాజినీ ఇరిణాదధన్యా శ్మశానాత్పతిఘ్నీ ॥ 6**

మెట్ట మరియు వరి పొలములనుండి లేక రెండు పంటలు పండు పొలము నుండి తీసికొని వచ్చిన మట్టి ముద్దను ముట్టుకొన్న కన్యకు ఎల్లప్పుడు తిండికి లోటుండదు. అట్లే ఆమె సంతానవతి కాగలదని తెలిసికొనవలెను. పశువుల కొట్టములోని మట్టి ముద్దను పట్టుకొన్నచో ఆ స్త్రీకి పశుసంపద అధికముగా ఉండును. యజ్ఞవేదికనుండి తెచ్చిన మట్టిముద్దను పట్టుకొన్నచో ఆ స్త్రీ బ్రహ్మవర్చస్వినియగును. ఎండిపోనికుంటనుండి తెచ్చిన మట్టిముద్దనుపట్టు కొన్నచో ఆ స్త్రీకి సర్వసంపదలు కలుగును. జూదమాడు స్థలమునుండి తెచ్చిన మట్టిని పట్టుకొన్నచో ఆ స్త్రీ వ్యసనములకు లోనగును. నాలుగు త్రోవలుకలియు కూడలినుండి తెచ్చిన మట్టిని పట్టుకొన్నచో ఆ స్త్రీ చెడుత్రోవలందు పోవును. చౌడునేలనుండి తెచ్చిన మట్టిముద్దను ముట్టుకొన్నచో స్త్రీ దౌర్భాగ్యురాలగును. అట్లే శ్మశానమునుండి తెచ్చిన మట్టిముద్దను పట్టుకొన్నచో ఆ స్త్రీ విధవ అగును.

**ఐదవ ఖండము సమాప్తము.**

## ఆరవ ఖండము

### వివాహభేదములు

**అలంకృత్య కన్యాముదకపూర్వాం దద్యాత్ ఏష బ్రాహ్మో వివాహః తస్యాం జాతో ద్వాదశావరాన్ ద్వాదశ పరాన్ పునాత్యుభయతః । ఋత్విజే వితతే కర్మణి దద్యాదలంకృత్య స దైవో దశావరాన్ దశ పరాన్ పునాత్యుభయతః । సహ ధర్మం చరత ఇతి ప్రాజాపత్యో-ష్టా వరానష్ట పరాన్పునాత్యుభయతః । గోమిధునం దత్వా ఉపయచ్ఛేత స ఆర్షః । సప్తావరాన్సప్త పరాన్ పునాత్యుభయతః । మిథః సమయం కృత్వోపయచ్ఛేత స గాంధర్వః । ధనేన ఉపతోష్యోపయచ్ఛేత స ఆసురః । సుప్తానాం ప్రమత్తానాం వా-పహరేత్స పైశాచః । హత్వా భిత్వా చ శీర్షాణి రుదతీం రుదద్భ్యో హరేత్స రాక్షసః ॥ 1**

కన్యను చక్కగా అలంకరించి ఉదకధారాపూర్వకముగా చేయు వివాహము బ్రాహ్మము. అట్టి స్త్రీకి పుట్టినవాడు తనకు ముందున్న పన్నెండు తరములను,

అట్లే తన తరువాత రాబోవు పన్నెండు తరములను మాతృ పితృ పక్షములవారిని ఇద్దరను పవిత్రము చేయును. యజ్ఞము జరుగుచున్నప్పుడు ఋత్విక్కునకు తన కన్యనలంకరించి చేయు వివాహమును దైవవివాహమందురు. అట్టి స్త్రీకి పుట్టినవాడు తన తల్లి మరియు తండ్రి పక్షములకు చెందిన ముందున్న పది తరముల వారిని అట్లే రాబోవు పది తరములవారిని తనను మొత్తము ఇరువదియొక్క తరములవారిని పవిత్రము చేయును. మనమిద్దరము కలసి ధర్మమునాచరించెదము అనుచు చేసికొను వివాహము ప్రాజాపత్యము. ఇట్టి స్త్రీకి జన్మించిన వాడు తన మాతృ పితృ వంశములవారిని ముందు ఎనిమిది తరములవారిని, తరువాతి ఎనిమిది తరములను తనను ఇట్లు పదునేడు తరములవారిని తరింపజేయును. కన్యయొక్క తండ్రికి గోమిథునమును (ఒక ఎద్దును, ఒక ఆవును) దానముచేసి వివాహము చేసికొన్నచో అది ఆర్షవివాహము. ఈ ఆర్షవివాహము వలన జన్మించిన వాడు తనయొక్క తల్లి తండ్రి వంశములకు చెందిన పదునైదు తరములవారిని (ముందున్న ఏడు తరములను, తరువాతి ఏడు తరములను, తనను) తరింపజేయును. అట్లే వధూవరులు పరస్పరాంగీకారముతో చేసికొను వివాహము గాంధర్వము. కన్యయొక్క తండ్రికి బాగుగా ధనమునిచ్చి సంతోషపెట్టి చేసికొను వివాహము ఆసుర వివాహము. నిదుర పోవుచున్న స్త్రీని, సురాపానాదులచే శరీరమందు స్పృహ లేకున్న స్త్రీని దొంగిలించి వివాహమాడినచో అది పైశాచవివాహము. (ఇచ్చట సూత్రమందు సుప్తానాం ప్రమత్తానాం అనుటకు బదులుగా సుప్తాం ప్రమత్తాం అని ఉండవలెను. ఇది ఆర్ష ప్రయోగము కాబోలు లేక నిదురపోవుచున్న వారు, మత్తులైనవారియొక్క కన్యను వివాహమాడినచో పైశాచిక వివాహమని చెప్పవచ్చును.) కన్యకు సంబంధించిన బంధువులను కొట్టి, చంపి, ఏడ్చుచున్న కన్యను ఏడ్చుచున్న బంధువుల దగ్గర నుండి ఎత్తుకొనిపోయి వివాహము చేసికొన్నచో అది రాక్షసవివాహము.

ఈ విధముగా వివాహములు ఎనిమిది విధములుగా ఉన్నవి. ఈ అష్టవిధ వివాహములలో మొదటి నాలుగు వివాహములు ప్రశస్తమైనవి. తరువాతి నాలుగు వివాహములు హేయమైనవి. మొదటి నాలుగు వివాహములలో పూర్వపూర్వము చాల ప్రశస్తమైనవి. తరువాతి నాలుగు వివాహములలో ఉత్తరోత్తర వివాహములు మిక్కిలి హీనమైనవి.

**ఆరవ ఖండము సమాప్తము**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1417**

* * *

**Read other books by Dr. N. L. Narasimhacharya @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+N.+L.+Narasimhacharya&id=453**